

"ఆంధ్రభూమి" సంక్రాంతి ప్రత్యేకానుబంధం 14 జనవరి 1970

ఖమ్మంమెట్టుపురకవి, అష్టఘటావధానపరమేశ్వరబిరుదాంచితుడు

# హరిభట్టు కావ్యములు

తెనుగులో వరాహ పురాణము, పేరు వహించి యున్నట్లును దెలుపబడి మత్స్య పురాణము, భాగవత పద్మ ఏకాదశ ద్వాదశ స్కంధములు మరియు నారసింహ పురాణము అను కావ్యములు రచించి కంబుమెట్టు పురములో నివసించిన ప్రముఖ కవి హరిభట్టు. ఈ హరిభట్టు రచించిన నారసింహపురాణము చాలా కాలము క్రిందటనే ఆంధ్ర సాహిత్య పరిషత్తు కాకినాడ వారు తన పరిషత్పత్రికలో దానిని ప్రచురించు వరకును ఈ కవి గురించి లోకమునకు తెలియదు. ఈ ప్రచురణ వలన తెనుగు కవుల చరిత్రకొక ప్రసిద్ధ కవి గురించి తెలిసినటులైన నది. స్వాతంత్ర్యమునకు పూర్వమే భా పా భి మా ను లెందరో కావించిన కృషి వలన ఎక్కడెక్కడో ఏ మూలనో చివికి, చివికి పోవుచున్న పూర్వపు కవుల కావ్యములిట్లు కొంత వరకైనా లభించుట తెలుగు జాతి అదృష్టము. ఉత్సాహవంతులైన నాటి పరిశోధకుల అమూల్య కృషి వలన ఈ తెనుగు కావ్యములెన్నో బయల్పడుచే గాక తెలుగు భాషా వికాసములో క్రీస్తు పదునాలుగు పదునైదవ శతాబ్దములంత మహత్తర దినములలో కెల్లడియగుట కవి కారణ మగుచున్నవి. హరిభట్టు కావ్యములు ఏటలో తేల్చి చెప్పవచ్చును.

[illegible] కావ్యములలో తొలి [illegible] జీవించిన కాలము దెలుసు [illegible] కావ్యములలో గనిపించెడు. ఎలనగ ఈతని మొదటి కావ్యమైన వరాహ పురాణము దానిని కృతి నరసికొన్న వారు అంతగా చారిత్రక పురుషు లేమీగాదు. ఇక తిరుపాత రచించిన రెండు కావ్యములనితడు భగవదంకితము జేయుటచే అవి గూడా మిక్కిలి ఉపయోగించుటలేదు. కాని తుదిగా దెలియుచున్న ఈతని నారసింహ పురాణ మొకటి ఈతని చేతనే కృతి నొసంగబడక ఈతని పుత్రుడైన రాఘవ మనీషిచే కొంత కాలము నకు నరాంకితము గావింపబడినది. కారణము లెట్లున్నను దీని నంకితము గొన్న వారు చారిత్రక ప్రసిద్ధులే. గనుక కాలనిర్ణయమునకీ నారసింహ పురాణమే మిక్కిలి ఉపయోగముగ నున్నది. హరిభట్టుకు జెందిన శాసన మొకటియు ఇటీవలనే చారిత్రకుల దృష్టికి గూడా వచ్చుటచే వైవిధ్యమొంతో సుకరమై యున్నది.

నారసింహ పురాణము కృతి గైకొన్న వారు ప్రోలుగంటి ప్రకాశము పాలించుచున్న రంగమంత్రి అనువారు. ఇది విజయనగర సామ్రాజ్యములో చేరి యుండెడిది. అవతారికా ప్రస్తావనలో రంగమంత్రి మాటల వలన హరిభట్టు గురించి ఈ క్రింది వివరములు కొన్ని దెలియ వచ్చుచున్నవి.

"నీ. విను రాఘవ మనీషి హనుమత్కృతి పాపటి
లబ్ధ కవిత్వ విలాస మహిమాడు,
వనరి యేకాదశ ద్వాదశ స్కంధము
లెనిగించె మా తండ్రి ధీయుతుండు.
హరిభట్టు నిఖిల విద్యా చతురాస్యుండు
రాజమాన్యుండు కవి రాజనుతుండు
నారసింహ పురాణ నార్థ స్థభాగంబు
జెదలు వాడెట్టెన మొదలు సేయఁ
బ్రతిభ దళుకొత్తుచు తత్ర భాగమిప్పు
డంధ్ర భాషను పచన కావ్యం
బొనర్చె
గాంబంధంబు నాకేర నంకితమున
నీవు గావింప వలయుఁ గ వీంద్ర
గణ్య."
నా. పు. 1-15.

పై పద్యములో హరిభట్టును విద్యా చతురాస్యుడనియు, రాజమాన్యుడనియు కవిరాజ నుతుడనియు బొగడి ఆ కావ్యమును రాఘవ మనీషి నంకితము గావింపుమని గోరి యుండెను. ఇట్టి చుగుటలో హరిభట్టప్పటికి జీవించియున్నట్లు దోచుట లేదు. ఈ పద్యముందే హరిభట్టు అంతకు పూర్వమే భాగవతమందలి ఏకాదశ ద్వాదశ స్కంధములు దెనిగించినట్లు చెప్పి, ప్రస్తుత కావ్యమునకు పూర్వ భాగమైన నృసింహ పురాణమును కవి త్రయములోని ఎర్రాప్రగడ గూర్చి యుండెనని అతడు చేదలువాడ యింటి యన్ దీకొన్న దానొల్లస, త్కరి రాజన్యుండు సుత్రబంధమున కుం గావించు నిర్విఘ్నముల్. అవ. 7

ఏమైనా కవులాశ్రయము బొందక రాణించుట కిష్ట కార్యము గనుక హరిభట్టు దీనిని భగవదర్పితమే గావించినను, అప్పటి కుటుంబ పరిస్థితుల ననుసరించి రాఘవ మనీషి దీనిని కొలది మార్పు గావించి రంగ సంత్రి కంకితయిచ్చియుండవచ్చును. తెలుగు కావ్యములలో కృతి కర్తలకు బదులుగా అన్యులచే నిట్టు కృతి నీయబడిన సందర్భములు ఒకటిరెండు గానవచ్చుచున్నవి వానిలో తెనాలి రామలింగని పుటికావాచల మాహాత్మ్యమును ఆతని మనుమడు ఖండోజి విచిత్ర రాయడను వానికి సమర్పించుట గానవచ్చుచున్నది.

## తేరాల సత్యనారాయణ

మని భావించి తక్కిన వానినివదంకిత మొనర్చెను. అది ఈక్రిందు ముల వలన తేట మగుచున్నది:

మత్స్య పురాణంలో,
సీ. ఆయురారోగ్య నిత్తె [illegible]
[illegible]
ధనముకై దరాధముల [illegible]
బొడమిన పాపముల్ చెడుటకు,
హృదయంబు లక్ష్మీ శపుంక
నిశ్చల వృత్తితో నిలవఁ[illegible]
కారవమ్మున వాసి రియ[illegible]
సదనంబునకు వేడ్క[illegible]
బరమ వైష్ణవ జనులెల్లరు [illegible]
మత్కృతం బైహరి [illegible]
నుతమంబగు విష్ణు [illegible]
రంగనాథున కర్పింతు [illegible]
(అవ)

పద్మ స్కంధములో,
చ. ఎడపక విష్ణునింగ [illegible]
[illegible]
దంబునం, గడుపు, నరాధములఁ [illegible]
[illegible]
సుఖంబుల సమ్మదంగా, బొడ
మిన పా
ప జాలముల [illegible]
[illegible]
ముక్తిబొం, డెఁ[illegible]
[illegible]
నీల గిరీంద్రునన్వతంబుగన్."
(అవ)

చిత్రమే మన హరిభట్టు నరకృతి విముఖుడై నను, కావ్యము రచించి పెట్టు దినమునను రాఘవ మనీషి దీనిని తండ్రి నే కొలది మార్పులు జేసి నరాంకితః జేయుటవలన, అంతకు పూర్వ మీ వ్యమునకు కృతి పద్యములు వ్రాయనిదీ లేనిదీ చక్కగా నిశ్చయించి చెప్పుట అవకాశము గలుగుట లేదు. శైలిని జూచినచో ఆశ్వాసములలోని పద్యములకు గాని అవతారికలోని పద్యములకు గాని పెద్ది మార్పు గనిపించుటకు. కాని హైచ్చుభాగము రంగమంత్రి పరముగా నున్న అవతారికా పద్యములలో ఈ క్రింది రెండు పద్యములుమాత్రము భగవత్పరముగా నుండి, కిముగింపు కాలములో హరిభట్టు దీని యధారీతి భగవదంకితమే గావించి యుండనను కొనుటకు అవకాశము గలించుచున్నవి.

చ. కలతి గలిచిల్క పలుకం బలుకం
దళుకొత్తు నెమ్మితోఁ,
లుఱల మేనుదెలగిలఁ బొంగుచు
బంగరు వీణెదానపుం,
గుంకులు దాల్చినల్లరఁ జనుగుబ్బల
వాకునఁ జొక్కి తేయనా,
పంకుల కల్కి నిచ్చాలను బాయకి
నా నుది నిలుచుగా పుతున్.
నా. పు. అవ 6.

మ. హరుడంకంబున ముద్దుగాని తిను
బాలార్భంగ దన్మ్రచకాం,
త విన్యాస క్రుగాంకేలు లిప
నూత్రంబంచులో శంకనొం,
కతిం దుందము సాంచి పట్టి తివి

## సంక్రాంతి ప్రతిజ్ఞ

—ప్యారక శేషాచార్యులు

లలిత ధవళిత రంగవల్లదులతోడ
గొబ్బి దేవర వంముల కొలువునీడ
ఆడ పడుచుల కరసంజ్ఞ మాట్టహాన
పరిత ప్రతిదీటి సంక్రాంతి పండువిదియ.

కాని, ప్రతిదీడు నింటింట గానవచ్చు
మంగళోత్సాహ రూపముల్ మాటి, తలగి.
లేశమైనను పర్వ సంతోషదీప్తి
మృగ్యమై నిల్వ, సంక్రాంతి భాగ్యమేమి ?

పూర్వము రోజు పండువయి పోన్దిన బత్తెము పాడివంటలున్ సర్వము పుష్కలమ్మగుచు సాగిన కాలము గాన, నాడు- నీ పర్వము లన్నియున్ వెలసి పాటెను వేడుకలందు; నేడు- కానుర్వి చరింప కష్టమగుచో నెటు మానవుడెంచు పండుగల్.

ధర్మంబే మది నత్యమే పలుకుగా దర్శించు మా సంస్కృతి మర్మంబుల్ దిగఁజూచి, మోసముచె ప్రామాణ్యంబులై భూమిలో దుర్మార్గంబె శరణ్యమై - దురిత నీతుల్ నిత్యకృత్యంబులై కర్మంబేమని యందునోయి! నిలినెన్గట్టా! జగమ్మందునన్.

కష్టించి పనిజేసి కర్షకుడందిన
నన్య సంపదల యుత్సాహ రేఖ
శ్రమియించి పనిడి దేశమ్ముగా గావించు
కార్మికాష్టులలోని కాంతికళిక
ఏతెంచు ప్రాణేశ నెదురేగి లాలించు
భారతీయ మహిళ భాగ్యరేఖ
తను దల్చు జననపోహదరతత్వ భావము
ద్వేగమై సాను నాత్మీయ సుకిక
కానుపింపగ రాని యీ కాలమందు
ఎన్ని పండుగ లరుదెంచు యేమి ఫలము ?
కనులు స్పందించి ప్రజల నైక్యమ్ము చేసి
నిల్చుచు కోజన పండుగ నిలుచుగాని!

వేటికైనను కన్నులు నిక్కి తెరచి
సత్య ధర్మాల రక్షణ శపథమూని
కంకణమ్ముల దాల్చి సంక్రాంతి పూట
దీక్ష గొనుడయ్య ప్రగతి నందేశ మెంచి!

# "సంక్రమణం"

—మల్లం సంజీవరెడ్డి

'శాంతి జీవితంలో అశాంతి రేపిన సంక్రాంతి.

కిటికీగుండా బయటికి చూస్తూవున్న శాంతికి, రేపు సంక్రాంతి పండుగని జ్ఞాపకం రాగానే, గాలికి అల్లల్లాడే ఎండుటాకులా మణికి పోయింది. పచ్చని తివాసీలాంటి మైదానాన్ని దట్టమైన పొగమంచు ఆవరించుకున్నట్టు, గతంలోని జ్ఞాపకాల పొగమంచు, పర్వమానంలో వినిర్మలంగావున్న శాంతి హృదయాన్ని ఆవరించింది.

రేపటికి సరిగ్గా సంవత్సరం.

ఆనాడు ప్రభాకరిమే లేనట్టయితే తను యీ నాడు యీ స్థితిలో వుండక పోయేది, ఈ పాటికి, అందరి హృదయాల్లోను తన రూపం చెరిగిపోయి, తన పేరు మాసిపోయెడిది.

శాంతి హృదయమంతా బరువెక్కింది గత స్మృతులన్నీ జ్ఞాపకం రాగా అలసిపోయిన మనస్సుతో అలా గేమంచంపై ఒరిగి పోయింది.

* * *

"వెళ్ళిన పనయిందా?" అంటూ అప్పుడే వచ్చిన పరింధామయ్యగారి కాళ్ళకు నీళ్ళిస్తూ అడగింది భార్య జానకమ్మ.

ముఖమూ, కాళ్ళు కడుక్కొని, వున్నారంటూ హాలుకుర్చీలో కూలబడి పోయాడు, పరింధామయ్యగారు.

ఆతని డిగాలు ముఖాన్నిచూసి, కొంతవరకర్థం చేసుకున్నా గాని, వుండబట్టలేక మళ్ళీ అదే ప్రశ్నవేసింది. జానకమ్మ.

"ఎక్కడా దొరకలేదు జానకి! వెళ్ళగూడని చోట్లకెల్లా వెళ్ళాను. అడగరాని చోట్లల్లా అడిగాను. కానిఎక్కడైనా చుక్కెదురే అయ్యింది. ఏం చేయాలో అర్థంగావడంలేదు,"దీనంగా అంటూ కుర్చీ వెనక్కి వాలాడు, పరింధామయ్య.

"రేడియో పెట్టు కొనివ్వందేఅల్లుడుగారు, పండక్కి రానని రోశాడుగదా! మొదటి పండక్కి రాకపోతే ఎట్లా గండి?" అంది దిగాలు పడిపోతూ జానకమ్మ.

"ఏం చేయాలి జానకి! ఉన్న కొండ్ర కాస్తా పెళ్ళికే అమ్మివేసాము ఇక, యీ ఒక్క గూడు తప్ప యింకేముంది అమ్మడానికి?"

"ఈ ఒక్క ఆధారము కాస్తాపోతే చెట్టు క్రింద కాపురం పెట్టుని, భిక్షమెత్తుకోవాల్సి వస్తుంది!" జానకమ్మ కొంచెం ఆవేదనతో కూడుకున్న ఆవేశంతో అంది.

"ఇక అంతకంటే గత్యంతరం మేముంది జానకి!" నిస్పృహగా అన్నాడు పరింధామయ్య.

ఈ సంభాషణంతా లోపలి నుండి వింటూ వున్న శాంతి, మెల్లగా వాళ్ళ దగ్గరి కొచ్చి.

"నాన్న! నాబిక్కదాని సంతోషం కొరకు అంతా అమ్మి, మీరెలా బ్రతుకుతారు? అంది, దీనంగా శాంతి.

"మరేం చేయమంటావమ్మా? కన్న బిడ్డలిల్లిన సుఖపెట్టలేని అసమర్థున్నయ్యా నమ్మా ..... అసమర్థున్నయ్యాను....!! అంటూ, పరింధామయ్యగారు పైపంచెతో కళ్ళుతుడుచుకున్నాడు.

ఇక జానకమ్మ స్థితి సరిపరి గుడ్లలో నీరు గుడ్లలో కుక్కుమంటూ అక్కడి నుండి వెళ్ళిపోయింది.

"ఊరుకోండి నాన్న! మీరే యింత అధైర్య పడితే ఎలాగా....?మనల్ని బీద వాయగా పుట్టించిన భగవంతుడసమర్థుడు గాని, మీరు గాదు నాన్న! నారు పోసిన వాడు నీరుపోయక మానడు. ఎలాగో అలాగా మన బ్రతుకులు వెళ్ళక మానవు", అంటూ, తండ్రికి ధైర్యాన్ని కలిగిస్తూ, పూరడించడానికి ప్రయత్నించింది, శాంతి.

"నాన్న! మీరు రేపు వెళ్ళి వారిని తీసుకరండి. ఇక్కడికి వచ్చిన తరువాతి ఏదో విధంగా బ్రతిమాలి, వారినే కొప్పిద్దాము. సాటి మానవుల బాధల్ని అంతే మాత్రం అర్థం చేసుకోలేని మానవత్వం లేని మనిషా?" మానవత్వం మీద సంపూర్ణ విశ్వాసాన్ని కలిగివున్న శాంతి, ధైర్యంగా అంది.

"ఏమానమ్మ! అతడు వింటాడన్న నమ్మకం నాకు మాత్రం లేదు!" నిరాశగా అన్నాడు పరింధామయ్య.

"వినకపోతే, ఏది ఎలా జరిగాలో అలానే జరుగుతుంది!" ఎక్కడో చూస్తూ దృఢంగా అంది, శాంతి.

బీద వారింట్లో పుట్టి, బీద వాతావరణంలో పెరిగి, చిన్న తనం లోనే బీదలు యిక్కట్లను సంపూర్ణంగా అర్థం చేసుకున్న ప్రౌఢ భావాలుగల ముగ్ధ, శాంతి, ఫిర్లు ఫారంవరకే చదువుకున్నా వయస్సునుమించిన ఆలోచనల్ని అనుభవాల్ని సంతరించుకున్న, అనుభవజ్ఞురాలు ఆశల విహంగాన్ని తన పరిధిని దాటిపోనీయకుండా బంధించి వేసింది. భగవంతుని మీదా మానవత్వంమీద సంపూర్ణ విశ్వాసాన్ని కలిగి వున్న కన్నె పడుచు.

* * *

ఆనాడు సంక్రాంతి పండుగ
ఆశేష ప్రజానీకాన్ని ఆనందోత్సాహాల లో నోలలాడించే మకర సంక్రాంతి.

కాని, కొన్ని నిర్భాగ్య కుటుంబాల్లో అశాంతికి గురియైన నిర్భాగ్య కుటుంబాలల్లో పరింధామయ్యగారి కుటుంబమొకటి. ఏదోఒక విధంగా నొప్పుదామని, అల్లున్ని తీసుకు నివచ్చిన పరింధామయ్యగారికి, నిరాశా నిస్పృహ మిగిలాయి. కాళ్ళూవేళ్ళాబడి బ్రతిమాలుకున్నా గాని, అతగాడు సమిరా నొప్పుపోనన్నాడు. తనబీదత్వపుగాథను కరుణా పూరితంగా విప్పిచెప్పి, యీ సారికి ఎట్లాగో సర్దుకోమని, మళ్ళీ సంవత్సరం ఆతని కోర్కెనుతీరుస్తానని యెంతగానో మొరపెట్టుకున్నాడు. కాని, అతని ప్రార్థనంతా పెడచెవిన పెట్టాడుఅతగాడుపైగా,తనకుకేడియో పెట్టిస్తామని తీసుకొచ్చి మోసం చేశారని, లేకపోతే తాను రాకపోయేవాణ్ణని, అల్లుడి యీ మాత్రపు కోర్కెను తీర్చలేని అసమర్థుడు ఎవడికో గతిలేని వాడికితనజూతుర్నిచ్చితన కెందుకు పెళ్ళిచేశారని, అటువంటి అసమర్థుడి, కూతురు తన అంతఇష్టి రాహతుకి తగదని, యింకేచేవో దుర్భాషలాడి, అప్పటికప్పుడే తిరుగు ప్రయాణమయ్యాడు.

శాంతిమాడా ఎన్నోవిధాలుగాచెప్పి చూసింది. కాళ్ళపైబడి దుఃఖిస్తూ ఎంతగానో ప్రతిమాలుకుంది. శాంతి దయ నీయసితిగాని, కన్నీటి ధారలుగాని అతడి శిలా పద్మ హృదయాన్ని కరిగించలేక పోయాయి.

"మోసగాడి కూతురూ ఒక మాట గత్తె"నని కాళ్ళపైబడ్డ శాంతిని తన్నేసి, వెళ్ళిపోయాడు.

ఆ సంఘటనతో, మానవత్వం పైన విశ్వాసాన్ని కోల్పోయిన శాంతి, హృదయ వేదనకు అంతులేకపోయింది.

ఆనందోత్సాహాలతో వెల్లివిరిసిన వలసిన ఆ శుభదినాన, ఆ యింట్లో ఆనాడు శోకదేవతి నృత్యం చేసింది. సిండి వంటలతో సుఖంగా భోంచేయవలసిన ఆ పర్వదినాన, వారందరికీ ఏకాదశి వ్రతాలయ్యాయి.

* * *

మరునాడు.

సాయింసంధ్య,అలసిపోయినభాస్కరుడు పశ్చిమాంబుదిని కృంగిపోయాడు. నిశాదేవి తన నల్లటి దుప్పటిని, మెల్లమెల్లగా ప్రపంచాన్ని కప్పేస్తూవుంది.

కాలువగట్టుకు షికారుకువచ్చి,తిరిగి యింటికి వెళ్ళిపోబోతూవున్న ప్రభాకరానికి, కాలువలో ఎవరో దుమికిన శబ్దం వినవచ్చింది. ఏమిటోనని గబగబా కాలువలోకి దిగాడు. ఏదో మానవాకారం మునుగుతూ, తేలుతూ కొట్టుకు పోతూవున్నట్లనుపించింది. వెంటనే గుడ్డలువిప్పి, నీళ్ళలోకిదుమికి, ఆ ఆకారాన్ని గట్టుకు చేర్చాడు. అది స్త్రీ ఆకారమని తెలుసుకున్నాడు, గాని, ఆ స్త్రీ ఎవరో ఆ మసక చీకటిలో గుర్తించలేకపోయాడు. శేలపై పరుండబెట్టి, ముక్కుపట్ట చేతినుంచాడు మందంగా శ్వాస నడుస్తున్నట్లుగుర్తించి పర్వాలేదు బ్రతికే వుందనుకున్నాడు. మోకాళ్ళపై కూర్చుండి, మెల్లగా పొట్టను నొక్కుతూ, నీటి నంతటిని కక్కించేశాడు. పొట్టను నొక్కుతూవున్నప్పుడు పరీక్షగాచూసి, "శాంతి" అని గుర్తించి, ఒకేసారి స్తంభించిపోయాడు.

నీటిలో పడగానే పైకి తీయడంవల్ల నేమో, నీరు బాగా మింగబోయింది. కొంచెం సేపట్లోనే స్పృహ వచ్చి, కదలాడి, నీరసంగా లేచి కూర్చోపోయింది.

"లేవకు శాంతి!" అంటూహెచ్చరించి, తన తొడపై తలానించి పడుకోబెట్టాడు, ప్రభాకరిం.

"ఎవరు? ప్రభాకరం బావగారా? ఎందుకు తీశావు బావా నన్ను నీటి నుండి. ఈ నిర్భాగ్యురాలికి, బావడానికి గూడా అధికారం లేదా!?" అంటూ, కుబానికి చేతులడ్డు పెట్టుకొని దుఃఖించ సాగింది, శాంతి.

"ఎందుకు శాంతి? యింత బాధ ప్రాణానికి పూనుకొన్నావు? అసలేం జరిగింది? దాచకుండ నిజం చెప్పు!" అంటూ, శాంతి అరిచేతుల్ని రాస్తూ అడిగాడు, ప్రభాకరిం.

శాంతి, కడిచిన నోజున జరిగిన సంగతంతా చెప్పి, "బావా! యిక అతడు నన్ను స్వీకరించడు. నాకు మరణమొక్కటే శరణ్యం ఒక వేళ, స్వీకరించినా, మానవత్వంలేని మనిషితో కాపురం చేస్తూ, ఆత్మాభిమానాన్ని చంపుకుంటూ దిన దినమూ చచ్చేబదులు ఒకేసారి చనే మేలుగాదా బావా! బావా...! నిన్ను గాదని మా నాన్న తాహతుకు మించిన అరత్తుకు పోయి

(మిగతా 5వ పేజీలో)

# చరిత్ర-శాస్త్రము - సాహిత్యము

"ఆధునిక కాలంలో ప్రకృతిశాస్త్ర పరిశోధనలు చేసి ప్రయోగాత్మకమైన అన్వేషణల మూలముగా సాధించిన భౌతికశాస్త్ర విజ్ఞానమెంత ముఖ్యమో, మానవజీవిత రహస్యము లెరింగి పురుషార్థసాధన కారణమైన ముముక్షు మార్గము తెలుపు ధర్మశాస్త్ర గ్రంథములు కూడ అంతే ముఖ్యము,ఇట్టి ధర్మ శాస్త్రమును బోధించు వానిలో వేదములు, ఉపనిషత్తులు ముఖ్యమైనవి. ప్రకృతి ధర్మము తెలుపు భౌతిక శాస్త్రముపలె మానవధర్మము తెలుపుతుంధర్మ శాస్త్రము కూడ ప్రమాణమైనది. ప్రస్తుతమాన కాలంలో వీటినిఅధ్యయనం చేయడం సత్యధర్మాన్ని అధ్యయనం చేయడమే!" ఈ మాటలు స్వామి వివేకానంద తొంబది ఏండ్లక్రితం అమెరికాలో పర్యటన చేసినప్పుడు మన హిందూ ధర్మశాస్త్రగ్రంథముల ప్రశస్తి నుగడిస్తూ ఆ దేశవాసులకు తెలియ జెప్పిన ప్రమాణవచనములు. స్వామి వివేకానంద భారతదేశ ప్రవక్తగా ఈ మాటలు చెప్పినప్పటికీ ఇవి సత్యదూరములుకావు అత్యంత ప్రమాణ యుక్తములైన శాస్త్రీయ విజ్ఞాన విషయములు చరిత్ర, శాస్త్రము, విజ్ఞానము నాటినుండి నేటివరకు ప్రవరిల్లిన విభావము పరిశీలించి చూచినచో ఎప్పటికైనా మానవజాతికి అభ్యుదయం కారకమైనది విజ్ఞాన శాస్త్రమని గ్రహించవచ్చును. అది భౌతికశాస్త్రముకావచ్చు; మానసిక శాస్త్రముకావచ్చు; ధర్మశాస్త్రము కావచ్చు. ఏదయినను ప్రకృతికి పురుషునికి గల సంబంధములను వ్యక్తపరచి, ప్రకృతి శక్తులపైన మానవుడు సాధించిన మహోన్నత విజయములనుతార్కాణగా లోకములో ప్రవరిల్లిన శాంతి సౌఖ్యములను నిరూపించుచున్న విజ్ఞాన శాస్త్రాల వికాసము చరిత్రలో స్వల్ప మేమీ కాదు. అటనే మానవుడు సంఘజీవిగా, సత్యాన్వేషిగా, సచ్చిదానంద ధర్మపథానుసరిగా సాధించవలసిన పురుషార్థములను ధర్మశాస్త్రము ఇహ పరలోకములుగా ఉపదేశించుచున్నది. ప్రతిఫలాపేక్ష లేకుండా, ఏ కోరికలు లేకుండ మానవుడు చేసే ధర్మం మోక్షసాధన కలిగిస్తుంది. అటువంటి ధర్మానికి ప్రమాణం సత్యం. సత్యమే సర్వ ధర్మ ప్రమాణం అని నిరూపించే ధర్మప్రమాణములు. ఈ ధర్మశాస్త్రం బోధించేది మోక్షమార్గం. అయితే ఈ మార్గం ఇతర మతస్థులు బోధించేరీతిని పారలౌకికమైనది మాత్రమే కాదు. ఐహిక లౌకికసాధ్యమైనదీ, ఇహ పర సౌక్యమైనదీ కూడ. దీనిని ఈ లౌకిక మందే, యీ జీవితమునందే సాధించవచ్చు. ఈ ధర్మ శాస్త్రము అనేక నిధములుగా చతుర్దశ విద్యలలో నిరూఢమై యున్నది.

అంగానివేదశ్చత్వారో
మీమాంసా న్యాయవిస్తరః
పురాణం ధర్మశాస్త్రంచ
విద్యాహ్యేతా శ్చతుర్దశ
—మనుస్మృతిః

నాలుగు వేదాలు, మీమాంస, న్యాయము, పురాణం, ధర్మ శాస్త్రములుంగాను, చతుర్దశ విద్యలుగాను వేరాంగములుగా రూపొందుచున్నవి. అవి నేర్చితే ధర్మ శాస్త్రము తెలిసినట్లే.

పురాణం న్యాయమీమాంసా
ధర్మశాస్త్రాంగ మిశ్రితాః
వేదాః స్థానాన్ని విద్యానాం
ధర్మస్యచ చతుర్దశ
—యాజ్ఞవల్క్య స్మృతిః

మన ప్రమాణ గ్రంథములు పదునాలుగు. సమస్త జ్ఞానము ఈ పదునాలుగు గ్రంథములలో బద్ధమైయున్నది అందుకే వీనికి విద్యాస్థానములని పేరు. అవి నాలుగు వేదములు; షడంగములు ఆరు; మీమాంస, న్యాయ, ధర్మ, పురాణ శాస్త్రములు నాలుగు- మొత్తం పదునాలుగు, ఈ విద్యలను అవగాహన చేసికొని ఆచరణలోనికి తెచ్చి, వినియోగించుటలో నాలుగు దశలు కనిపించుచున్నవి. ఆ చతుర్దశలు: చదువుట; చదివినది అవగాహన చేసికొనుట; చదివిన రీతి ఆచరణలోకి తెచ్చుట; తాను ఆచరించునది యితరులకు సన్మార్గముగా బోధించుట. చతుర్దశ విద్యలకు ఇట్టి చతుర్దశల నొసంగినచాడు సలుడని చెప్పుదురు. ఆత్మ సాక్షాత్కారాన్ని కలిగించేవి యీ చతుర్దశ విద్యలున్నూ, వేదాః స్థానాన్ని విద్యానాం అని చెప్పినది. అవి నాలుగు కలిస్తే అష్టాదశ విద్యలగును. అన్ని విద్యలను ఈ విద్యలలోనే ఇమిడియున్నట్టు నున ప్రాచీనుల విశ్వాసం.

"ధర్మజ్ఞ సమయః
ప్రమాణం వేదాశ్చ"
—ఆప స్తంబ సూత్రము

నూటయైన ధర్మ ప్రమాణము వేదము. ఈ వేదమును సరిగా అవగాహన చేసికొనుటకు తోడ్పడునవి ఆరు వేదాంగములు. ఇవే షడంగములు. శిక్ష, వ్యాకరణము, చందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము.

ఈ చతుర్దశ విద్యలను ధర్మశాస్త్రములు. వీనిని తెలిసికున్నచో-ఆత్మబలంకాన్ని సంపాదించి పెట్టేవిద్యలన్నీ విశ్వసించే హిందువు, ఆతని యొద్ద యెప్పుడూ "భగవద్గీత" కూడా వుంటుంది. గీతలోనూ,ఉపనిషత్తులలోనూ చెప్పిన మానవధర్మాలే ప్రపంచ చరిత్రలో నాగరితలు నశించినపుడు,రాజ్యములు పతనము చెందినపుడు విశ్వ మానవులకానికి వెలుగుచూపించిన దివ్యజ్యోతులని ఆతని విశ్వాసం. అది కడచిన ప్రపంచ చరిత్రలో, పదిహేను ప్రసిద్ధ నాగరితల ఉచ్చపతనావస్థలలో నిరూపించినాడు.

యదా యదాహిధర్మస్యగ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమ ధర్మస్య తదాత్మానం
సృజామ్యహం.
పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే

ఈ గీతలలో చెప్పిన వాక్యమును విశ్వసించి, టాయన్‌బీ చరిత్రపరంగా నిర్వచించినాడు. అయితే, ఆధునిక చరిత్ర శాస్త్రరూపు టాయిన్‌బీ నిర్వచనాలను అంగీకరించరు చరిత్ర అనగా మానవ జాతి ప్రవర్తనను ఈ తెలించు కథ. మానవ అనుభవాలను క్రోడీకరించు దస్త్రము. కాలావధిలో వింత వింత అనుభవాలను పొందిన మానవుల జయాపజయాలు, కష్ట సుఖాలను కథగా వినవస్తున్నది. మానవుని జీవితంలో పొందిన మంచి చెడ్డలే చరిత్రలో మంచి చెడ్డలు. ఏ ఒక్కరి జీవితము మరొక్క జీవితంతో పోలికలేనట్లే ఏ సంఘ జీవితము మరొక సంఘ జీవితముతో పోలిక ఉండదు. కాల ప్రవాహంలో తేలిపోయే గడ్డిపోచల వంటిది మానవుల బ్రతుకు. అటనే చరిత్రి చెప్పిన పాఠాలున్నూ. దానికి అవధులు లేవు; పరిధులు లేవు; నియమ నిబంధనలు లేవు. దేశకాల పాత్రలతో నిమిత్తములేదు. మానవుడు నిరంతరి పరివర్తనము చెందుచున్నట్లే చరిత్ర కూడ నిత్య పరివర్తన చెందుతున్నది. మానవుడిలో తప్పు లున్నట్లే చరిత్రలోను తప్పులుండకి తప్పదు. మానవుడు అనుభవం వలన తన తప్పులు దిద్దుకొని విశ్వసించి హిందువు, ఆతని యొద్ద యెప్పుడూ "భగవద్గీత" కూడా వుంటుంది. గీతలోనూ,ఉపనిషత్తులలోను చెప్పిన మానవధర్మాలే ప్రపంచ చరిత్రలో నాగరితలు నశించినపుడు,రాజ్యములు పతనము చెందినపుడు విశ్వ మానవులకానికి వెలుగుచూపించిన దివ్యజ్యోతులని ఆతని విశ్వాసం. అది కడచిన ప్రపంచ చరిత్రలో, పదిహేను ప్రసిద్ధ నాగరితల ఉచ్చపతనావస్థలలో నిరూపించినాడు.

యదా యదాహిధర్మస్యగ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమ ధర్మస్య తదాత్మానం
సృజామ్యహం.
పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే

ఈ గీతలలో చెప్పిన వాక్యమును విశ్వసించి, టాయన్‌బీ చరిత్రపరంగా నిర్వచించినాడు. అయితే, ఆధునిక చరిత్ర శాస్త్రరూపు టాయిన్‌బీ నిర్వచనాలను అంగీకరించరు చరిత్ర అనగా మానవ జాతి ప్రవర్తనను ఈ తెలించు కథ. మానవ అనుభవాలను క్రోడీకరించు దస్త్రము. కాలావధిలో వింత వింత అనుభవాలను పొందిన మానవుల జయాపజయాలు, కష్ట సుఖాలను కథగా వినవస్తున్నది. మానవుని జీవితంలో పొందిన మంచి చెడ్డలే చరిత్రలో మంచి చెడ్డలు. ఏ ఒక్కరి జీవితము మరొక్క జీవితంతో పోలికలేనట్లే ఏ సంఘ జీవితము మరొక సంఘ జీవితముతో పోలిక ఉండదు. కాల ప్రవాహంలో తేలిపోయే గడ్డిపోచల వంటిది మానవుల బ్రతుకు. అటనే చరిత్రి చెప్పిన పాఠాలున్నూ. దానికి అవధులు లేవు; పరిధులు లేవు; నియమ నిబంధనలు లేవు. దేశకాల పాత్రలతో నిమిత్తములేదు. మానవుడు నిరంతరి పరివర్తనము చెందుచున్నట్లే చరిత్ర కూడ నిత్య పరివర్తన చెందుతున్నది. మానవుడిలో తప్పు లున్నట్లే చరిత్రలోను తప్పులుండకి తప్పదు. మానవుడు అనుభవం వలన తన తప్పులు దిద్దుకొని

(మిగతా 4వ పేజీలో)

# "సంక్రమణం"

(3వ పేజీ తరువాయి)

వందుకు, భగవంతుడు నా నాన్నకూ నాకూ, తగిన శిక్షే యిచ్చాడు ! బావా... తగిన శిక్షే యిచ్చాడు ..!!. అంటూ, కుమిలి కుమిలి యేడ్వ సాగింది శాంతి.

"ఛ.. ! పిచ్చి పిల్ల .. !! యిప్పుడెందుకంటా అవన్నీ జ్ఞాపకం చేసుకోవడం. జరిగి పోయిందేదో జరిగి పోయింది," అంటూ, వూరడించాడు ప్రభాకరం.

ఎస్సెస్సెల్సీ వరకే చదువుకున్న ప్రభాకరం నిరుద్యోగిగా వున్నాడని, పరంధామయ్యగారు శాంతిని, ప్రభాకరానికివ్వడానికి అంగీకరించలేదు. అదృష్టంకలిసొచ్చి, ప్రభాకరం ప్రస్తుతం ఒక ప్రైవేటు కంపెనీ ఏజెంటుగా పని చేస్తూ, నెలకు నాలుగు వందల గూపాయల్ని సంపాదిస్తున్నాడు. పరంధామయ్యగారి కుటుంబంపై ఎట్టి దురభిప్రాయాన్ని లేనట్టి సహృదయుడు, ప్రభాకరం శాంతిపై ఆతనికున్న ప్రేమ పదభిప్రాయమే దీని కారణం.

శాంతి చెప్పిందంతా విన్న ప్రభాకరానికి, దురహంకారపూరితి మానవుల దురాశలకు, ఒక అమాయక అబల ఆహుతై పోతూ వుందనే భావన కలగ్గానే, ఆతని హృదయం విలవిల్లాడిపోయింది. చివరి మెట్టువరకు దిగజారిపోయిన, ఆధునిక సమాజ దుస్థితిని చూసి, ఆతని కనుల్లో నీరు నిండింది.

"శాంతి! నీ వేమీ అమాయకురాలే, నిన్నొక టి అడుగుతాను, నూటికి నూరు జవాబు చెబుతావా? అంటు, అడిగాడు ప్రభాకరం.

"అడుగు బావా! చెబుతాను," నిర్లిప్తంగా అంది, శాంతి.

"నన్ను పెళ్ళిచేసుకుంటాను శాంతి! అంగీకరిస్తావా?" శూన్యంలోకి చూస్తూ ప్రశ్నించాడు, ప్రభాకరం.

"బావా !" అంటు, ఆవనమ్మకస్వరంతో ఆవేదనగా అరచింది, శాంతి.

"నిజం శాంతి ! అంగీకరించలేవా?" ఆ మె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు, ప్రభాకరం.

"ఆశల్ని రేపి, అగాధపాతాళంలోకి తోయ్యవు కద బావా?" కంపిత స్వరంతో అంది, శాంతి.

"లేదు శాంతి! ఈ పంచ భూతాల సాక్షిగా నిన్ను పెళ్ళి చేసుకుంటాను. నన్ను నమ్మ లేవా శాంతి" దృఢంగా అంటు, శాంతి చేతిలో చేయి వేశాడు, ప్రభాకరం.

"బావా!" అంటూ, అతని భుజాలపై వాలిపోయింది, శాంతి. అవిరళ ధారగా కారుతూవున్న ఆమె కన్నీటినీ తుడిచి, లేత గులాబీ లేత బుగ్గాంటి పెదవుల్ని ముద్దు పెట్టుకున్నాడు, ప్రభాకరం.

"శాంతీ....శాంతీ.... లేలే .... భలే దానివే... !యింక పడుకోనున్నావా?" అంటు, అప్పుడే వచ్చిన ప్రభాకరం లైటు వేశాడు. చీకటి పడాగానే లైటు వేయకుండాపడుకోనున్న శాంతిని చూసి, ప్రభాకరాని కాశ్చర్యం కలిగింది. లైటు వెలుగుల్లో మెరుస్తూవున్న శాంతి ముఖంపైని కన్నీటి చారల్ని చూసి.

"ఏం శాంతి? ఏ మయ్యిందీ? ఎందుకేడుస్తున్నావు" అంటూ విసుపోతూ అడిగాడు, ప్రభాకరం.

"అబ్బే! ఏంలేదండీ!! నేనెందుకేడుస్తున్నాను?" అంది శాంతి గాబరగా.

"మరి, ముఖంపైని ఆ కన్నీటి చారలేమిటి? ఏదో దాస్తున్నావు! నిజం చెప్పు. నీకు బాధను కలిగించేపనేదైనా చేశానా?" అని ఆతురతగా అడిగాడు ప్రభాకరం.

"లేదండీ! అటువంటిదేమీ లేదు. భగవంతుని దయవల్ల మీ వెచ్చనిహృదయం మాటున నాకేమీ బాధలేదు ...!

"ఏవేవో గత స్మృతులన్నీ జ్ఞాపకం వచ్చాయి... అంతే .... "!! అంటు పైటతో కన్నీటి చారల్ని తుడుచుకొంది, శాంతి.

"ఓసీ! పెద్దదానా! అదా సంగతి! గతించిన వాటిని గురించి మళ్ళీ మళ్ళీ జ్ఞాపకం చేసుకోవడం బుద్ధిమంతుల లక్షణంకాదు. భవిష్యత్తును అందంగా వూహించుకొని, వర్తమానంలో నిర్విచారంగా జీవించడం వివేకవంతుల లక్షణం... !"అంటూ శాంతిని దగ్గరిగా లాక్కున్నాడు ప్రభాకరం.

ఆతడిపై వాలిపోతూ "అందరైనా మీవంటి సహృదయులూ, మానవత్వం కల మనుష్యులూ వుండబట్టే, యీ మాత్రంగానైనా నడుస్తూ వుందీ ప్రపంచం" అంది శాంతి.

"చాల్లే నీపాటి దలు! అదిపరేగాని, గబగబా తెలుగులు ఆపీసరుగారిపుణ్యమా అని పండుగముందుకాకున్న, పండుగ తరువాతనైనా రెండు నోటులు సెలవులు దొరికాయి. తొమ్మిది గంటలకే ఎక్స్‌ప్రెస్ వుంది. తెల్లవారేసరికి ఇల్లా [illegible] నాన్నా ఎదురు చూస్తూ వుండ మ్చే మరి రేపే పండగ్గదా !" అంటూ, సామాను సరి డానికి శాంతిని పురమాయించాడు, ప్రభాకరం.

ఇక గంటన్నరే సైముందంటూ, టంగ్ మని ఏడున్నర కొట్టింది గోడ గడియారం.


## ప్రకటన

శ్రీ ఎస్. గౌతమన్: 6-1-70 తేదీ [illegible] సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పని చేసిమంచి వున్నందున ఇకముందు అతను మా తరఫున చేయుపనులకు కంపెనీవారు బాధ్యులుకారని ఇందు మూలమున తెలియజేయడమైనది.

మందరం ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్
(టిబిఎస్)
సికింద్రాబాద్



అసాధారణ ప్రకటన

మీ అభిమాన వేపధ్యగాయకులు, సంగీత దర్శకుల దర్శించుటకు సదవకాశము

## ఘంటసాల సంగీతోత్సవం

1-2-1970 ఆదివారం సాయంత్రం 6-00 గంటలకు

పి. సుశీల, పి. లీల, ఎస్. జానకి, ఎల్.ఆర్. ఈశ్వరి, పి.బి. శ్రీనివాస్ మాధవపెద్ది, పిఠాపురం, బాలసుబ్రహ్మణ్యం, ఎస్. రాజేశ్వర్ రావు కె.వి. మహదేవన్, ఎమ్.ఎస్. విశ్వనాథన్, పెండ్యాల, ఆదినారాయణ రావు, టి. చలపతిరావు, సుస్వర వేణు, టి. వి. రాజు, కోదండపాణి, సుశర్ల దక్షిణామూర్తి, విజయ కృష్ణమూర్తి, అశ్వద్ధామ, ఎస్. హనుమంతరావు, బి. శంకర్ (హైదరాబాద్) పాల్గొంటున్నారు.

ప్రవేశ రుసుములు: రు: 100/- 25/- 10/- 5/-

టికెట్లు లభించే ప్రదేశాలు:

ఘంటసాల సంగీతోత్సవ సంఘ కార్యాలయం (ఫోన్ 36090) పతేమైదాన్, తాజ్ మహల్ (గ్రూప్ ఆఫ్ హోటల్స్), హోటల్ ద్వారక మైసూర్ కేఫ్, హోటల్ ద్వారక



సంక్రాంతి సమయంలో అందంగా అలంకరణ చేసుకొనుటకు

కుందన్స్‌కు దయచేయండి

ఫర్నిషింగ్‌లు, సూటింగులు

అందమైన రంగులు టూ పిస్సీ అండ్ కర్టెన్లు మీ గృహాన్ని అందంగా వుంచండి

సూటింగులు-టెరిలిన్: మిక్స్‌డ్ టెరిలిన్, టెరిపూల్, క్యావలరీలు-పరింగులు-ప్లెయిన్-పోలినీ)

డైరెక్ట్ అండ్ వాటర్ ప్రూఫ్

## కుందన్స్

(ఫర్నిషింగ్ లు. సూటింగుల కేంద్రము)
5-9-30/8, బషీర్ బాగ్, హైదరాబాద్-29.

మీరు, మీ గృహం అందంగా వుంచండి.

(Ad-ventures)


# హరిభట్టు కావ్యములు

(3వ పేజీ తరువాయి)

గ్రంథార్థ నిర్ణీతి; దే,
బ్రహ్మవు; యాజుష ప్రకట
శాఖా ధర్మదుర్యుండ; వ
ర్యమ తేజుండవు రాఘవార్య హరి
భట్టా! సత్కవిగ్రామణీ!"
(వరా. పు. అవ)

"శా. భారద్వాజస గోత్ర సంభవుడన
నా ప సంబుడన్ దిమ్మమాం
బారాజద్వరి గర్భ సంభవుడ రామ
క్ష్మా నూరాసేకజ,
క్ష్మా రూఢాధిక పుణ్యలబ్ధ హరి
నామాంకాప్త సత్పుత్రుడన్
శ్రీరామానుజ పాద పద్మయుగళీ
చింతా సమాయ కుడన్"
(మత్స్య-పు. అవ)

పై పద్యములో హరిభట్టు తండ్రి పేరు రాఘవార్యుడని చెప్పబడినది. ఈతని కుమారుని పేరు రాఘవ మనీషియే. కాని క్రింది అశ్వాసాంత గద్యలలో అన్నిటా "రామ విద్వన్మణి"యని పేర్కొనబడినది. అన్ని కావ్యములలో నిక్షేపయుండుటచే బహుశా రాఘవశబ్దమున కీరామ శబ్దము పర్యాయముగనే వాడియుండవచ్చునని దోచుచున్నది. లేనిచో పద్యములో చెప్పిన పేరు గద్యము వ్రాయసరికి మారిదురా! మొత్తము పై పేర్లి యందలి వ్యక్తులు భిన్నులు గారనియే చెప్పవచ్చును.

హరిభట్టు రచించిన కావ్యములన్నియు విశేషించి గద్యలన్నియు నాతడష్ట ఘంటావధాన పరమేశ్వరి బిరుదాంచితుడని తెలుపుచున్నవి. వరాహ పురాణములో ఈ విషయమై ప్రత్యేక పద్యమొకటిగలదు కాని బిరుదు లభించిన రీతినది తెలుపుట లేదు.

"గీ. అష్టఘంటావధాన విశిష్ట బిరుద
నీవురిచియింపఁ దలఁచిన నిరుప
మార్థి
రమ్యమగు నీవరాహ పురాణకావ్య
మంకితము సేయు నాపేర వంచి
తిమున్"
(అవ)

### కంబము మెట్టుపుర విషయము

వరాహ పురాణ కావ్యమును హరిభట్టు కంబము మెట్టుకరిణమైన కొలిపాక యెఱ్ఱి యామాత్యునకు కృతి నొసంగెను. ఈ కావ్యమందే కంబము మెట్టు పురిమొకచోట వర్ణింపబడినది. కొలిపాకవారు యిప్పటికీఅక్కడగలరు హరిభట్టు నివాసముగూడా మొదట ఈ పురిమే యైయుండి తురుష్కుల దండయాత్రలలో దానిని విడచి విజయనగర రాజ్యము చేరినట్లు భావించబడుచున్నది. వరుణ దిగ్విధిచే పురమునఁ బ్రవహించె బావన సలిల సంపన్నమున్న దీపించె నేపురి గోపికా మానసా.

స్పదవర్తి చెన్నగు పాలమూర్తి, భాసిల్లెనేమీటఁ బ్రహ్లాద భక్తి వి
[illegible] నృసింహస్వామి పాణి
[illegible] జూపట్టె హితపద్మ
[illegible] పరిశేష జాలేంద్ర మౌళి
చతురి [illegible] పాద
యూధ
సాల గోపుర తోరణ సకల వప్ర
పౌరి వారాంగనా జన ప్రముఖవస్తు
మేదురం బట్టి కంబము మెట్టుపురిము.

గీ. ఆంధ్ర మండలగిరి దుర్గ హారిలతకు
విమల నాయికరిత్తి భావము భజించి
యున్న తోన్నతి శైల సంపన్న
మగుచు
పకలపుట భేదనముల నెన్నికకు నెక్కి.
(వరా. పు)

### పాఠముల మార్పు జొచ్చెడుము

పై సీస పద్యమునందలి తొలిపాదములో పేర్కొన బడిన "మున్న" మున్నేరు నది నేటి కాపురి ప్రక్కన ప్రసిద్ధమై యుండగా దాని నెవరో, పావన సలిల సంపన్న పెన్న అని పాఠము దిద్దికొయుట గానవచ్చుచున్నది ఈ జాడ్యం బ్రొత్తగాదు. కాని కవుల స్థానాస్థానముల మార్చవలెనని, వారి భావము మార్చవలెనని చేయుచుండు అపహ్యమగు పనులను పేర్కొనకున్నచో వారి కన్యాయము గావించినట్లగును.

ఈ దాహరణకు తెలుగు వారిందరికి ముఖ్యమైన భాగవతి భావ కవి నివాసాదులు అప్పకవీయ విషయము ఎట్లు మార్పుబొందినవో అందరికి తెలసినదే. ఇంత శ్రమపడినా సత్యము సత్యమే. ఖమ్మంపెట్టుకు జెందిన ప్రాచీన గిరిదుర్గము దాని పరిసరములు మార్చుట దుర్లభముగదా! నేడది జిల్లా కేంద్రము. ప్రభుత్వము వారెలకో ఇటీవల ఖమ్మం మెట్టును పేరు తొలగించి దానిని ఖమ్మం అని వాడుట జరుగుచున్నది. కాని చారిత్రికి గతి మైన దీని ప్రాచీన నామము కంబము మెట్టుపురి మే. కవి దాని నొకచోట "సంభావల పురి మని" సంస్కృతీకరించిచెప్పియుండెను.

"కం. శ్రీమహితి స్థంభావల
నామసముద్గామ పట్టణస్థలగణక
గ్రామణికి బంధుహితేరి
క్షామణికిఁ గవీంద్ర పంకజ నభో
మణికిన్"
(వరా. పు)

### హరిభటు కాలము

హరిభట్టు జీవిత కాలము తెలుసుకొనుటకు తిక్కన కావ్యములకిన్న నారిసింహ పురాణమే ఉపయోగకరముగా నున్నది. లభించిన శాసనము ఈ క్రింది యాంశములను బలపరిచు చుండుటచే దాని పాఠము విడిగా వ్రాయబడుచున్నది. మొదట నారిసింహ పురాణమును కృతినందు కొన్నపోర్లులగంటి రింగమంత్రికిని చారిత్రికి ప్రాముఖ్యమేమిటో తెలుసుకొన వలసియున్నది. నారిసింహ పురాణములో ప్రోలు గంటి రింగమంత్రికి ముత్తాత ఒకరు విజయనగరాధీశుడైన ప్రౌఢ రాయుల కడ దంతాధీశుడని చెప్పబడినది.

శా. ఆమంత్రీంద్రుఁడు ప్రౌఢ రాయ
నృపదండాధీశ సంపత్కళా
సామగ్రిన్విల సిల్లనుమ భాస్వత్కీర్తి
వినూత్నుఁ డైనను,
ధామా సాధ్య మహోమహత్వమున
సంధాయక్తి దోశ్శక్తివా,
నామాధుర్యము నంబురా విభులతోఁ
జర్చించు వర్చస్వియై
(నా. పు. 1-22)

ఈ ప్రౌఢ రాయలు 1416-1448లో విజయనగర రాజ్యము పాలించిన వాడు గనుక పై తిప్పన మంత్రి ఈతని కడ దండాధీశుడై యుండును. కృతి నందు కొన్న రింగ మంత్రి కీతడు నాల్గవ తరమునకు ముప్పదియైదు సంవత్సరములు లెఖ్ఖించినచో రింగ మంత్రి కాలము 1518-1553 అగుచున్నది. ఇది హరిభట్టు తనయుడైన రాఘవ మనీషి కాలము. దీనికి తత్పూర్వుడైన హరిభట్టు యించుమించుగా క్రీ. శ. 1470-1535 ప్రాంతమున జీవించి యుండవచ్చును. రింగ మంత్రి కాలము పరియైనదే యనుటకు శాసన సహాయముగూడా లభించుచున్నది. వీటిలో రింగమంత్రి ప్రభువైన హోవిచినయోబభుడు, ఈతని పిన తండ్రి యోబరాజు (2) మరియు రింగమంత్రికి గురువులైన కందాళ శ్రీరంగాచార్యులవారి శాసనములు ముఖ్యముగా నున్నవి. వీరి శాసన కాలములన్నియు 1550 పరకు కాలము జాపుచుండుటచే రింగమంత్రి ఆ కాలమున జీవించెనని చెప్పవచ్చును. ఇంతేగాక ఈతడి పినతండ్రియైన చన్న కొరియు అష్టభాషా కవి పర్యుడట. ద్విపదిలో నారసింహ పురాణము, బాల భారతమను వచన కావ్యము, సౌభరి చరితమను జక్కుల కథయు రచించి సాళువ నరసింగ రాయలచే అగ్రహారము లందినట్లు చెప్పబడినది.(4)నరసింగ రాయల రాజ్యకాలము 1470-1490 గనుక తరువాత వాడైన రింగమంత్రి కాలము పైన చెప్పినట్లు సరియైనదే యనుటకు సందేహములేదు. ఇక హరిభట్టు రామ సముద్రమను గ్రామమును 1513 లో అగ్రహారము బొందినట్లు తెలియుచుండుటచే అవిగూడా ఈ కాలమునకు సరిపోవుచున్నది.

### కవిత్వ శైలి

రచనలలో చివరిదైన హరిభట్టు వారి నింహ పురాణము తిక్కన కావ్యముల కన్నను చక్కని ధారగలదై కవిత్వము మిక్కిలి ప్రౌఢము మనోజ్ఞమై యొప్పుచున్నది. మచ్చున కిందలి కొన్ని పద్యములు.

ఉ. సంధికి వచ్చువాడ విను సర్వ జగం
బులుఁ గ్రోధ పహ్నికి
ట్లిందన మేల చేసెద వొకింతుక శాంతి
వహించు నీకు మ,
ద్బాంధవ ముద్ర మేలిటుల శల్కుట
నిన్నని వీగితుండవీ,
బంధురులైన వారి పరిపాటి సుమీ
యిది చాటి చెప్పితిన్.
1-169.

శా. అన్నా వెన్నుని నమ్మఁగా వలదు
మాయా నాట్య కోలీతుం,
డన్నారాయణుఁ డాది తేయులకు
రంధ్రాత్మేష సంపాదియై,
యిన్నీ సంపదలన్నియుం గిలి మి
తానిచ్చున్ని జంబీవుసం,
పన్న ప్రౌఢి వహించియే మఱకు
మీ ప్రత్యర్థి కృత్యంబులన్.
4-169

అన్యాప దేశార్థముగ జెప్పిన పద్యమొకటి.

చ. అలికులనీలవేణి వినుమా పొదరింటికిఁ
బోకునీకుఁ గా,
పలసినయేని యేమికితిరా తిరువాట
మునందుఁ గ్రొవ్విరుల్,
పెలుచనసీదు మోవిఁ గబళింపఁగ
బొంచిన గండుఁడుమ్మెదల్,
దలఁపవు ముగ్ధవంచు నొకతెమరి
సాక్షి యదల్చె నెచ్చెలిన్
2-109

హరిభట్టు మొదటి కావ్యమైన వరాహ పురాణము ఆది ఖండ చరిత్రము పరికే పూర్తిచేయబడినట్లు తెలియుచున్నది.

"మ. కపట స్వాంతులుగాక యెవ్వరిల
నాకాంక్షించి యే తద్వరా
హ పురాణంబున నాదిఖండ చరితిం
బాద్యంతిమున్ విందురా
నిపుణుల్ గాంతురు పుత్రి పౌత్రి
గనవాణీ సంపదాయుష్యము
ఖ్యపదారోతితి సౌఖ్య వృత్తియుఁ
దుదిన్ గైవల్య సంప్రాప్తియున్"
(వరా. పు)

కావ్యంలోని కొన్ని ఘట్టములు,తారకల వర్ణన.

చ. పరసుఁడు తారకాయుతుఁడు
శాంతుఁడు రాజకిలా కలాపవి,
స్ఫురితుఁడు పచ్చఁగూర్మినుఁ
బొందఁగ నంచుదలంచు యామినీ
తరుణి రతిక్రియా సముచితంబగు
పంబరి నూత్నశయ్యపై
నెరిపిన మల్లెమొగ్గలన నిర్మలతం
గనుపెట్టెఁ దారికిల్
(2 అ)

"ఉ. సలలిత తారకా కుసుమ జాలము
దట్టముగాఁ బంబరి స్థలమను
పాన్పుపై నెరిపి చల్లిన వెన్నెల
జాలు తుంపరిల్
చిలికి మనోభవుండు పవళించుటకై
యిడినట్టి శుభ్రపుం
దలగడ బిళ్ళవోలె హిమధామ్రుడు
వొల్చె సురేంద్ర దిక్తటిన్"
(5 అ)

### భాగవత షష్ఠ, ఏకాదశ, ద్వాదశ స్కంధములు

హరిభట్టు రచించిన భాగవత షష్ఠ ఏకాదశ, ద్వాదశ స్కంధములలోని పద్యములు కొన్ని నేడు ముద్రణమై గనిపించు పోతన భాగవతములోగలవని పరిశీలకులనుచున్నారు. ఇవి షష్ఠ స్కంధములలోనే గనిపించుచున్నవి. బహుశా దీనిని పూరించిన వెలగందల నారయాదుల కవిత్వము కంటెను ఈ హరిభట్టు పద్యములే శ్రేష్ఠమని భావించి ముద్రాపకులెవరైనా యిందులో గలిపి యుండిరేమో. ఏమైనా హరిభట్టు రచనలన్నీ ముద్రణమైనగాని చెప్పవీలు పడదు.

హరిభట్టు షష్ఠ స్కంధమును జగన్నాథునకూ ఏకాదశ ద్వాదశ స్కంధములు తన ఇష్టదైవమైన ఆంజనేయునకు అంకితమొసంగెను. కృత్యాదిలోని కొన్ని పద్యములు.

మ. గురుకావ్యాది నిలింప సంఘములు
వైకుంఠంబుతో సాటిగా,
బురణింపం బురుషోత్తమా హ్వయ
మహాపుణ్య స్థలంబందు,
గిరితీరంబున నీలశైల శిఖరాగ్రం
బందు పెంచేసియు,
న్న రమాకాంతుని భక్తివత్సలు
జగన్నాథుం బ్రశంసించెదన్.

శా. ప్రస్కందామరి రాజ్యరక్షకుని
భూభారాపహర్తన్ మహే,
శస్కంధాభినుతి ప్రభావుఁగమలా
సంక్రాంతి రాజన్మహో,
రస్కున్ విష్ణుదలంచి భాగవతిపారా
ణీయ మైనట్టిమ,
ష్ణ స్కందంబుఁ దెనుంగుఁ జేసెదను
గృష్ణ ప్రీతిగా నేడ్కతోన్"

"శ. కృతి నాథుఁడు నీలాచల,
పతియుఁటు శుకయోగి పదన భాషితి
మనం తి,
త్కృతి భాగవతం బఁటయిది,
మతిఁదలఁపఁగ నింతకన్న మాన్యము
గలదే" (1)

"శ. మారుతి సుతుఁడప కృతిపతి,
పారీణతి భాగవతము బలికెడి దఁట!
యీ సారస్వ మెచట గలిగిన,
వేసోక మార్గమునఁ బోవు వెర్రియు
గలఁడే"

చివరికొక విజ్ఞప్తి; చిరకాలంనుండి ముద్రణగాకయున్న ఈతని వరాహ పురాణము, షష్ఠ, ఏకాదశ, ద్వాదశ స్కంధములు, అలభ్యముగానున్న మత్స్య, నారసింహ పురాణములు సాహిత్య అకాడమీవంటి సంస్థ చేపట్టుట ఉచితము. లేదా భాషాభిమానులైనను వాటిగురించి ఆలోచించ వలసియున్నది.


మోటారు డ్రైవింగ్ నేర్చుకొనేందుకు మంచి అవకాశము

మోటారు డ్రైవింగ్ ఒక నెలలో పూర్తిగా నేర్పబడును.

మొత్తము రు. 200/- లైసెన్సుతో సహా

న్యూజిందిరా మోటార్ డ్రైవింగ్‌స్కూల్
ప్రిన్స్‌హోటల్, సూపర్ బజార్ ఎదుట
నాంపల్లిస్టేషన్‌రోడ్, హైదరాబాద్-1.
ఫోన్: 44135

(ఆర్-4703)



మీరు ఈ దినం ఫెరడాల్® తీసుకున్నారా?

రుచివంతం, శక్తిదాయకం అయిన, విటమిన్లతో కూడిన పౌష్టిక టానిక్.
గృహయాపన్నంది యొక్క శరీర శక్తికై వాడ తగినది
పార్క్-డేవిస్ ఉత్పత్తి

B JAISONS-7469 TEL



సంక్రాంతి శుభాకాంక్షలు

Grams: FARMSTEEL: ఫోన్: 34340

## ఫారమ్ స్టీల్ ప్రొడక్ట్సు

ప్రకాశంరోడ్ - విజయవాడ-2

విదేశీ, స్వదేశీ ట్రాక్టర్లు, ట్రాలీలు, కేట్‌పిల్స్, కల్టివేటర్లకు దృఢమైన ట్రాక్టర్ పనిముట్లు

ట్రైల్యాండ్ ప్లాలు, మౌల్‌బోర్డ్ ప్లాలు, డిస్కహారోడ్ లెవెలర్స్



వివరాలకు సంప్రదించండి.

## బృందావన్ ఎంటర్‌ప్రైజెస్

33, లాల్‌బహదూర్ స్టేడియం-హైదరాబాద్

ఫోన్: 6226



## మీనాక్షి పంపులు
## మోటార్లు

సౌభాగ్యసంపదలకు



* మిక్కిలి శక్తివంతమైనవి
* ఇరిగేషనకు శ్రేష్ఠమైనవి
* ఆహారరంగంలో ప్రధానమైనవి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదించబడినవి.

Manufacturers
MEENAKSHI INDUSTRIES
Coimbatore-3.

Sales Branch:
MEENAKSHI INDUSTRIES,
5-1-526/2, Hill Street,
Ranigunj, Secunderabad.
Phone No. 72996.

Sole Selling Agents:
SRI VENKATESHWARA ENGINEERING CORPORATION(
Ranigunj, Secunderabad,
Phone No. 76426 Grams: "OILENGINE"

Wanted Agents and Distributors in unrepresented areas.

(EDWIN)



ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడుచున్న ఆరోగ్య ఆవాసాల పరిస్థితులలో

## లోధ్ర

కార్మి పోషణకు, సుఖప్రసవమునకు

## గర్భరక్షక

శిశువుకు సులబద్ధకమునకు

## మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి

## సౌభాగ్యశొంఠి

63 సంవత్సరములకు పైగా ప్రసిద్ధినొందిన ఔషధములు

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-14.

ఏజెంట్లు
సీతారాం జనరల్ స్టోర్సు (ఎజన్సీస్)
విజయవాడ



"సంక్రాంతి హృదయపూర్వక శుభాకాంక్షలు"

"D.M.F." మోటార్లు, మోనోబ్లాకులు మరియు పంపులను వాడి మీ పొలములలో చక్కటి పంటలను సకాలములో పండించుకొనండి.



నాణ్యతకు, నమ్మకమైన పనితనమునకు "D.M.F." నకు పోటియైనదిలేదు.

సంప్రదించండి:
ఏకైక పంపిణీదారులు:
గ్రామ్స్: బెల్టింగ్స్ ఫోన్:74324
లక్ష్మీ కంపెనీ,
7936. A 1. రాణిగంజ్,
సికింద్రాబాదు.

ఉత్పత్తి దారులు:
దాము పౌండ్రి,
P.B. No. 886
కోయంబత్తూరు.6.

ఈ దిగువ జిల్లాలలో డీలర్లు కావలెను:

1. మెదక్ 2. మహబూబ్‌నగర్ 3. వరంగల్ 4. ఆదిలాబాద్ 5. నిజామాబాద్ 6. కరీంనగర్ 7. వరంగల్ 8. ఖమ్మం.



## మా హృదయ పూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు

భారతావనికి ఆయువుపట్టైన వ్యవసాయ రంగాన్ని

"అశ్వమేఘ్" ఆయిల్ యింజనులు సస్యశ్యామలము గావించుచున్నవి.

రైతు సోదరులకు అది ఒక కల్పవృక్షము



ఆంధ్ర, మద్రాసు, మహారాష్ట్ర, పంజాబు, గుజరాతు ప్రాంతాలలో "అశ్వమేఘ్" 5/6 H.P. 650 R.P.M, మరియు 8 H.P. 850 R.P.M. ఆయిల్ యింజనులు విరివిగా అమ్ముడు పోవుచున్నవి.

మా ఏకైకతలు

ఏకైక పంపిణీదారులు:
ఫోన్ : 74324
గ్రామ్స్: బెల్టింగ్స్
లక్ష్మీ కంపెనీ
7936. ఏ. 1. రాణిగంజ్
సికింద్రాబాదు.
A. P. Govt. Appd.
Taccavi No. HPS(3)1691/66
dated 13-12-66.

1. శ్రీ శ్రీనివాస్ ఎంటర్‌ప్రైసస్, రామచంద్రాపురం.
2. లక్ష్మీయింజనీరింగు కంపెనీ, రాజమండ్రి.
3. శ్రీరాంకృష్ణా యింజనీరింగ్ కంపెనీ, విడదవోలు.
4. కిసాన్ యింజనీరింగ్ కంపెనీ, విజయవాడ.
5. కిసాన్ యింజనీరింగ్ కంపెనీ, ఏలూరు.
6. శ్రీ బాలాజీ ఎలక్ట్రికల్ కార్పొరేషన్, వెంకటగిరికోట.
7. ఉమా యింజనీరింగు స్టోర్సు, ధర్మవరం.
8. సుప్రీం ఏజన్సీస్, అనంతపూరు.
9. ఖాన్ ఏజన్సీస్, కాళహస్తి.
10. శ్రీ మహాలక్ష్మి యింజనీరింగు కంపెనీ, ఒంగోలు.
11. శ్రీ రాంకృష్ణా యింజనీరింగు కంపెనీ, ఖమ్మం.
12. జె. నాగరాజారావు అండ్ బ్రదర్సు, హిందూపూరు.
13. జగన్మాత ఏజన్సీస్, జగిత్యాల.
14 నవోదయ యింజనీరింగ్ కంపెనీ, నవపర్తి.
15. బక్సీ యింజనీరింగ్ కార్పొరేషన్, కర్నూలు.

(B.A.P.)